ఆదిలాబాద్
వార్త
ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,
గురువారం 24 ఆగష్టు 2023 8 పేజీలు



# భారత్ సరికొత్త చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించింది






2 లో..

**- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
చందమామపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం కావడం, భారత్ సరికొత్త చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించిందని శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జాబిల్లి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ అవతరించిందని, ఇది మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

# మార్గదర్శకాల్లో కరువైన.... స్పష్టత

- మల్ల గుల్లాలు పడుతున్న అధికారులు





2లో...

- తిరిగి వెళుతున్న రుణమాఫీ నిధులు
- సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న లీడ్ బ్యాంకు అధికారులు
- అయోమయానికి గురవుతున్న అన్నదాతలు

**మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త :**
దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా రుణమాఫీ ప్రక్రియ సాగుతుంది. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో బ్యాంకర్లు తీవ్ర అయోమయం గురవుతున్నారు. గత 15 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో జారీ చేయాల్సిన మార్గదర్శకంలో స్పష్టత లేకపోవడంతో అటు బ్యాంకర్లు, ఇటు సంబంధిత అధికారులు త్రీవ గందరగోళం గురి కావడమే కాకుండా రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తే స్తున్నారు. వాస్తవంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్య మంత్రి రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. అందుకు సంబంధించిన ఆర్థిక శాఖ సైతం ...

# దివ్యాంగులకు బాసటగా 'ఆసరా' పెన్షన్ పెంపు

2లో...



**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**నస్పూర్, ప్రభాతవార్త**
ప్రభుత్వం దివ్యాంగులకు అందిస్తున్న 3వేల 16రూపాయల ఆసరా పెన్షన్‌ను 4వేల 16కు పెంచి దివ్యాంగులకు బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పెరిగిన పెన్షన్ సంబంధిత ప్రొసిడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు బాసటగా నిలిచి అందిస్తున్న 3వేల 16 రూపాయల ఆసరా పెన్షన్‌ను మంచిర్యాల జిల్లా వేదికగా 4వేల 16 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత ప్రొసిడింగ్స్‌ను లబ్దిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.

# ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది



2లో...

**నిర్మల్, ప్రభాతవార్త : తదల**
భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి, డిఆర్డిఎ పిడి విజయలక్ష్మి పాల్గొని పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు సేవచేయడం ఎంతో ఉన్నతమైందని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ, ఆలింకో ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాల గుర్తింపు శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందులో 285 మంది దివ్యాంగ విద్యార్థులను అర్హులుగా గుర్తించి వారికి......

# చిన్నారుల కోసం... అంబులెన్స్ సర్వీస్

వివరాలు 3, లో..



**ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా సర్కారు దవాఖానాల్లో ప్రసవసేవలు పొందేవారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ ఎంసిహెచ్(మాతా శిశు ఆసుపత్రిలో) చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన అంబులెన్స్ సేవలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జెండా ఊపి....

# ప్రతి గ్రామాన్ని సందర్శించి సత్సంబంధాలను మెరుగుపర్చుకోవాలి



2లో...

- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి
- నెలవారి నేర సమీక్షా సమావేశం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సత్సంబంధాలను...

# దివ్యాంగులకు బాసటగా ఆసరా పెన్షన్ పెంపు

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, మంచి ర్యాల నియోజక వర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు పెరిగిన పెన్షన్ సంబంధిత ప్రొసిడింగ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు బాసటగా నిలిచి అందిస్తున్న 3వేల 16 రూపాయల ఆసరా పెన్షన్‌ను మంచిర్యాల జిల్లా వేదికగా 4వేల 16 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన నేపథ్యంలో సంబంధిత ప్రొసిడింగ్స్ ను లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచి ర్యాల నియోజక వర్గంలో ప్రస్తుతం దాదాపు 1.5 కోట్ల రూపాయలు అందించడం జరుగుతుందని, పెరిగిన పెన్షన్‌తో దాదాపు 2కోట్ల రూపాయలు ప్రతి నెల లబ్ధి దారులకు అందించడం జరుగుతుందని తెలిపారు.





జిల్లా వ్యాప్తంగా 12వేల 336 మంది ప్రతి నెల ఒక్కొక్కరికి 4వేల 16 రూపాయల ఆసరా పెన్షన్ అందించడం జరుగుతుందని, మంచిర్యాల నియోజక వర్గ పరిధిలో దండేపల్లి మండలంలో 978 మంది, హాజీపూర్ మండలంలో 588 మంది, లక్షెట్టిపేట మండలంలో 647 మంది, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 300 మంది. మంచిర్యాల మున్సిపల్ పరిధిలో 1వేయి 407 మంది, నస్పూర్ 784 మంది మొత్తంగా 4వేల 704 మంది లబ్ధిదారులకు పెరిగిన పెన్షన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా పొందిన పెన్షన్‌ను పిల్లల చదువులకు గృహ అవసరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు దివ్యాంగుల ఆసరా పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మార్గదర్శకాల్లో కరువైన స్పష్టత

మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త :

**మొదటి పేజీ తరువాయి :** నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల అలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో జారీ చేయాల్సిన మార్గదర్శకంలో స్పష్టత లేకపోవడంతో అటు బ్యాంకర్లు, ఇటు సంబంధిత అధికారులు తీవ్ర గందరగోళం గురి కావడమే కాకుండా రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు.వాస్తవంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. అందుకు సంబంధించిన ఆర్థిక శాఖ సైతం నిధులు విడుదల చేసే ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. పంట రుణాలు పొంది డిసెంబర్ 11, 2018లోపు తిరిగి బ్యాంకులకు చెల్లించని రూ.1లక్ష రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలను నాలుగు దఫాలుగా రతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. తొలుత రూ.25వేల లోపు, రెండో దఫా రూ.25 వేల నుంచి రూ.50 వేల లోపు, మూడో దఫా రూ.50 వేల నుంచి రూ.75 వేల లోపు, నాలుగో దఫా రూ.75 వేల నుంచి రూ.1లక్ష లోపు రైతులందరి పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కరోనా వైరస్ పంజా విసిరిన తరుణంలో రాష్ట్ర ఆర్థిక ఖజానా పరిస్థితి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రుణమాఫీ ప్రక్రియకు కొంత ఆలస్యం జరిగిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నప్పటికీ ఇటీవల రుణ మాఫీ నిధుల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వ్యవసాయ రైతాంగం కొండంత ఆనందంలో మునిగితేలారు. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన రూ.25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికీ ప్రభుత్వం మాఫీ చేసిన రూ.99,999లు రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంతు కావడంతో లబోదిబోమంటున్నారు. దీనికంతటికీ ప్రధాన కారణం పంట రుణాలు తీసుకొని వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించి క్రెడిట్ లిమిట్ మేరకు రుణాల పెంచుకున్న తరుణంలో కొన్ని బ్యాంకులు కొత్త క్రాప్‌లోను ఖాతాలను తెరవడం ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా 2018 డిసెంబర్ 11లోపు పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని 1 లక్ష లోపు రుణాలు పొందిన రైతుల వివరాలను పాత అప్పు ఖాత వివరాలతో వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వడంతోపాటు ఏవో పోర్టల్‌లో బ్యాంకర్లు పొందరుపరిచారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను జమ చేసే సందర్భంలో సదర్ ఖాతాల్లో క్లోజ్ చేసి ఉండడంతో సంబంధిత రైతులకు రుణమాఫీ నిధులు ఫలానా లోన్ అకౌంట్‌కు జమ చేయడం జరిగిందని, మొబైల్ నెంబర్లకు సంక్షిప్త సమాచారం ప్రభుత్వం నుంచి వెళ్లినప్పటికీ బాధిత రైతుల ఖాతాల్లో జమ నోచుకోకపోవడంతో బ్యాంకర్ల నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారు. ఇది ఏమిటని మరి కొంతమంది రైతులు బ్యాంకులు నిలదీస్తే మత దగ్గర ఎటువంటి సమాచారం లేదని దాటవేశ ధోరణి అవలంబిస్తున్నారు తప్ప బాధిత రైతులకు సరైన సమాధానం చెప్పే నాధుడే కరువయ్యారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వరాలు ఒకవైపు రూ.99 వేల 999లోపు పంట రుణాలు కలిగిన నిధులను పూర్తిగా రైతుల ఖాతాలో జమ చేసినట్లు పేర్కొంటున్న క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు పూర్తి భిన్నంగా జరుగుతుండడంతో అనేక మంది రైతులు నెత్తినోరు బాదుకుంటున్నారు. కాగా ఒక లక్ష ఆపై పంటలు పొందిన రైతులు మూడ వంతు ఉంటే ప్రస్తుతం రుణమాఫీ నిధులు జమవుతున్న వారు ఒక వంతు వారు మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది. దీనికి తోడు ప్రభుత్వం అనేక పర్యాయాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డిసెంబర్ 11,2018 లోపు ఒక లక్ష లోపు పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని, వాయిదాల ప్రకారం తిరిగి పంట రుణాలు చెల్లింన వారు కూడా అర్హులేనని, ఏదైనా ఒక సందర్భంలో పంట రుణాలను తిరిగి చెల్లించి పూర్తిగా ఖాతాలను క్లోజ్ చేసినప్పటికీ మాఫీ నిధులను సదర్ రైతు ఖాతాల్లో తిరిగి జమ చేయడం జరుగుతుందని స్పష్టంగా పేర్కొన్నప్పటికీ ఆచరణలు బయాలిలను క్లోజ్ చేసినప్పటికీ ఏ ఒక్క రైతుకు మాఫీ నిధులు జమచేసిన దాఖలాలు కనిపించడం లేదని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన రూ.99,999లోపు పంట రుణాలను పొందిన రైతులకు రూ.1లక్ష వరకు పంట రుణం పొందిన రైతులకు వ్యత్యాసం కేవలం ఒక రూపాయి తేడాతోనే ఉండడంతో అనేక మంది రైతులకు లక్ష రూపాయలు పొందిన పంట రుణాలు మాఫీ పొందలేకపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం మాఫీ చేసిన రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు కనీసం అవగాహన లేకుండా రైతుల ఖాతాల్లో నగదులను జమ చేస్తాడని పట్ల క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా 1లక్ష లోపు పంట రుణాలమాఫీని, ఏ పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటీ ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలు చెల్లించిన దర్శకాలు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు కనీసం అవగాహన లేకుండా రైతుల ఖాతాల్లో నగదులను జమ చేస్తాడని పట్ల క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా 1లక్ష లోపు పంట రుణాలమాఫీని, ఏ పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటీ ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించిన రైతులకు సకాలంలో రుణమాఫీ నిధులను జమ చేస్తే భవిష్యత్తులో బ్యాంకులపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాల్లో 24671 మంది రైతులకు గాను సుమారుగా 167.37 కోట్లు రుణమాఫీ నిధులను సంబంధిత రైతుల ఖాతాల్లో జమచేసినారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో చోటు చేసుకుంటున్నా గందరగోల పరిస్థితులపై లీడ్ బ్యాంకు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ నిధులు సజావుగా రైతుల ఖాతాల్లో ఎల జమ చేయిస్తారో వేచి చూడాల్సిందే..

## ప్రతి గ్రామాన్ని సందర్శించి సత్సంబంధాలను మెరుగుపర్చుకోవాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సత్సంబంధాలను పెంచుకోవాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజన్‌లోని పోలీసు అధికారులు సిబ్బంది ద్వారా నెలవారి నేరసమీక్షా సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిగా అసాంఘిక కార్యకలపాలను రూపుమాపాలని, రానున్న ఎన్నికల దృష్ట్యా సిబ్బంది ఎల్లవేళలా పోలీసు స్టేషన్‌లో అప్రమత్తంగా ఉండి విధులనను నిర్వర్తించాలన్నారు. ఈసమావేశంలో ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్, సీఐలు ప్రేమ్‌కుమార్, చంద్రశేఖర్, రామకృష్ణ, సీసీ దుర్గం శ్రీనివాస్, ఉట్నూర్ సబ్ డివిజన్,ఎస్సైలు పాల్గొన్నారు.

## చిన్నారుల కోసం అంబులెన్స్ సర్వీస్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :**మాతాశిశు సంరక్షణే ధ్యేయంగా సర్కారు దవాఖానాల్లో ప్రసవసేవలు పొందేవారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ ఎంసిహెచ్(మాతా శిశు ఆసుపత్రిలో) చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన అంబులెన్స్ సేవలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రూ.35 లక్షల వ్యయంతో చిన్నారుల కోసం నియో నేటల్ వైద్య సేవల నిమిత్తం అంబులెన్స్ కేటాయించామన్నారు. దీనిలో ఇన్‌క్యూబేటర్, వెంటిలేటర్లతో కూడిన సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

## భారత్ సరికొత్త చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించింది

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :**చంద్రమామపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ విజయవంతం కావడం, భారత్ సరికొత్త చరిత్రను సువర్ణ అక్షరాలతో లిఖించిందని శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. జాబిల్లి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ అవతరించిందని, ఇది మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో ప్రజల శక్తులుగా పేరున్న అమెరికా, చైనా, రష్యాలకు సైతం సాధ్యం కాని ప్రయోగాన్ని విజయ వంతం చేసి ప్రపంచానికి మార్గ దర్శకంగా నిలిచిందని కొనియాడారు. యావత్ భారతావనికే కాంక్షలను నెరవేర్చిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఇందుకోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.



# ఈటెల రాజేంధర్ సమక్షంలో బీజేపీలో చేరిన హ్యాట్రిక్ కౌన్సిలర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి నివాసంలో నిర్మల్ పట్టణ హైట్రిక్ కౌన్సిలర్ అయ్యన్నగారి రాజేంధర్ నరేంద్రమోడీ పథకాలకు ఆకర్షితులై ఈటెల రాజేంధర్ ఆశీస్సులతో మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్న సందర్భంగా కౌన్సిలర్ రాజేంధర్ ఆత్మీయ ఆహ్వానం మేరకు బుధవారం నిర్మల్‌లో జరిగిన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆత్మీయంగా శాలువతో సత్కరించడం జరిగింది. తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటి చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్‌తో మర్యాదపూర్వకంగా బేటీ కావడం



జరిగింది. ఈ సందర్భంగా వారు ఇరువురు కాసేపు ముధోల్ నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ స్థితిగతుల గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగిరేలా కృషిచేయాలని, దానికి పార్టీ పరంగా కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వీరితో పాటు ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు, మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, పార్లమెంట్ ప్రభారీ అల్జాపూర్ శ్రీనివాస్, పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ గంగాధర్, తూమొల్ల దత్తు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుంది

నిర్మల్, ప్రభాతవార్త : తదల

భారత కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో నిర్మల్ జిల్లాకు చెందిన దివ్యాంగ విద్యార్థుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి, డిఆర్డిఎ పిడి విజయలక్ష్మి పాల్గొని పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు సేవచేయడం ఎంతో ఉన్నతమైందని, ప్రభుత్వం వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ, ఆలింకో ఆధ్వర్యంలో గత నవంబర్ నెలలో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాల గుర్తింపు శిభిరాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందులో 285 మంది దివ్యాంగ విద్యార్థులను అర్హులుగా గుర్తించి వారికి అవసరమైన 410 సహాయ ఉపకరణాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. మంజూరు చేసిన ఉపకరణాలను ఈరోజు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు ఈ ఉపకర ణాలను వినియోగించు కోవా లన్నారు. పాఠ శాలకు చక్కగా వెళ్లి చదువు కోవాలన్నారు. అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ విద్యార్థులకు ఈ ఉపకరణాలు ఎంతో మేలు చేస్తా యని, అవి పనిచేసే విధానాన్ని తెలుసుకుని వీటిని చక్కగా ఉపయో గించు కోవాలని సూచిం చారు. ఐఈఆర్‌పిలు వాటి ఉపయోగాలను పిల్లల తల్లితండ్రులకు వివరించాలని ఆయన తెలిపారు. ప్రతీ సంవత్సరం దివ్యాంగులకు అవసరమైన గుర్తింపు శిభిరాన్ని నిర్వహించి పరికరాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలియ జేశారు. డిఆర్‌డిఎ పిడి విజయలక్ష్మి మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు సదరం సర్టిఫికెట్లను అందజేస్తున్నామని, వారికోసం ప్రత్యేక శిభిరం నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు. జిల్లా



విద్యాశాఖ అధికారి రవీంధర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విలీన విద్యావిభాగంలో 18 మంది ఐ ఆర్పీలు పనిచేస్తు న్నామని, 31 మంది ఐఆర్పిలు పనిచేస్తున్నామని, జిల్లాలలో 1259 దివ్యాంగుల విద్యార్థులను సర్వే ద్వారా గుర్తించామని తెలిపారు. ఈ విద్యార్థులకు ఫిజియోథెరపి, స్పీచ్ థెరపీ సేవలు కూడా అందిస్తున్నామని ఆయన తెలియజేశారు. వారికి జాతీయ స్కాలర్‌షిప్ పోర్టల్ ద్వారా పారి తోష కాలు కూడా అందిస్తున్నామన్నారు.

## కడెం ప్రాజెక్టును సందర్శించిన అధికారులు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును బుధవారం సిడి సిడివో, ఓఎన్‌డిఎం మెకానికల్ బృంధం అధికారులు సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వరదగేట్ల వద్ద జరుగుతున్న మరమ్మత్తులను ప్రాజెక్టు యొక్క గేట్ల స్థితిగతులను వారు పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పూర్తి నివేదికలను ప్రభుత్వానికి అంద జేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఈ శ్రీని వాస్, ఎస్‌సి సుశీల్ కుమార్, ఈఈ విఠల్ రాథోడ్, డిఈ బోజాదాస్, జెఇ రవి కుమార్ నాయక్, గణేష్ నాయక్, ప్రాజెక్టు అధికారులు సిబ్బంద తది తరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రతీ ఒక్కరి బాధ్యత

కడెం, ప్రభాతవార్త :

ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని కడెం తహసిల్దార్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం ఉదయం కేంద్ర ఎన్నికల సంఘం పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కడెం మండల అధికారులు సిబ్బంది విద్యార్థులతో కలిసి కడెం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడెం ఎంపిడివో వెంకటేశ్వర్లు, మండల అధికారులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజకవర్గం టికెట్ ఇవ్వాలని డాక్టర్ దాసరి శ్రీనివాస్ విజ్ఞప్తి

మందమర్రి, ప్రభాతవార్త



రాష్ట్ర డాక్టర్స్ ఫోరం వైస్ చైర్మన్ చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దాసర శ్రీనివాస్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులకు తన దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను పుట్టింది, పెరిగింది మందమర్రిలోని మూడవ జూన్‌లో అని ఈ ప్రాంత బిడ్డగా ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీ నాకు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం కోరారు. చెన్నూర్ నియోజకవర్గం టికెట్‌ను స్థానికేతరులకు ఇవ్వద్దని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్య వృత్తిలో ఉంటూ ఎంతోమంది పేదవాళ్లకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ ఉన్నానని పేర్కొన్నారు. స్థానికుడై నన్ను పార్టీ గుర్తించాలని లేదా తన భార్యకు టికెటన ఇవ్వాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి తన దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ అనుచరులు కాంగ్రెస్ నాయకులు ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దిందా వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణానికి సర్వే కొలతలు

చింతలమానేపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని దిందా – కేతిని గ్రామాల మధ్య ఉన్న వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించేందుకు ఇటీవలే కేంద్ర అనుమతులు రావడంతో బుధవారం ఇంజనీరింగ్ అధికారులు సర్వేలు నిర్వహించి కొలతలు చేశారు. ఈఈ రాంమోహన్, డీఈ రాజ్‌కుమార్, ఏఈ కృష్ణారావు, ఎంపీపీ దుబ్బుల నానయ్య, వెంకయ్య, నాయకులు ఉన్నారు.




## కేసీఆర్ అధికారం మరో మూడు నెలలే

**- డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు**

**- కాంగ్రెస్‌లో చేరిన వెంగ్వాపేట్ గ్రామ మాజీ ఉప సర్పంచ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అధికారంలో ఉండేది మరో మూడు నెలలేనని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. నిర్మల్ రూరల్ మండలం వెంగ్వాపేట్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాస రాజేశ్వర్, వివిధ పార్టీల నాయకులు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, నిర్మల్ నియోజకవర్గంలో కబ్జాల మంత్రిని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు బంగపాటు తప్పదని ఎద్దేవ చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సాద సుదర్శన్, నాయకులు ఎండి బాబా, ఎండి నయిం, బోడిగం నరేష్, అజయ్‌కుమార్, ఎండి సమీర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**- గులాభీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము బీఆర్ఎష్‌లో చేరుతున్నామని బీజేపీకి నాయకులు, కార్యకర్తలు తెలిపారు. సోన్ మండల బీజేపీ అధ్యక్షులు మ్యాక ప్రేమ్ కుమార్, వార్డు మెంబర్, బీజేపీ బూత్ అధ్యక్షుడు గంట మహేంధర్, వార్డు మెంబర్ శ్రీకాంత్, పెసరి దాము తదితరులు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాభి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితోనే సాధ్యమని, అందుకే ఆయన వెంట నడిచేందుకు బీజేపీని వీడి బీఆర్ఎస్‌లో చేరామని, అందుకే ఆయన వెంట నడిచేందుకు బీజేపీ వీడి బీఆర్ఎస్‌లో చేరామని ప్రేమ్‌కుమార్ చెప్పారు. నిర్మల్ గడ్డమీద మళ్లీ ఎగిరేది బీఆర్ఎస్ జెండేనని స్పష్టం చేశారు. నిర్మల్ బీజేపీ నాయకులు సిద్ధాంతాలను మరిచిపోయి, అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని, కార్యకర్తలను కూడా పట్టించుకోవడం లేదని అన్నారు.

## రైల్వే ట్రాక్ మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త

జైపూర్ పవర్ ప్లాంట్‌కు బొగ్గు తీసుకెళుతున్న రైల్వే ట్రాక్ మరమ్మత్తులు ఉంటే ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్ బర్తేష్ కుమార్ జైన్ తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ జీయం సంజీవ రెడ్డితో కలిసి కోల్ హ్యాండ్లింగన ప్లాంట్‌ను సందర్శించి బొగ్గు వ్యాగన్లలో నింపు విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం సిహెచ్‌పిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జీ ఇంజనీర్ చంద్రశేఖర్, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, ఫారెస్ట్ అధికారి రమణా రెడ్డి, కోల్ హ్యాండ్లింగ్ ఇంచార్జి డీజీయం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### -టిఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ నేత

జన్నారం, ప్రభాతవార్త

రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని టిఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అన్నారు. గత కొన్ని రోజులుగా హెల్త్ డిపార్ట్మెంటన ఏఎన్ఎంలు వారి ఉద్యోగ భద్రతలో భాగంగా వారిని సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యులర్ చేయాలని చేస్తున్న నిరవధిక సమ్మె గురించి బుధవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు



బోయినపల్లి వినోద్ కుమార్‌ను ఎస్సీటీ సంస్థ చైర్మన్, టిఎన్ఎంవిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ విద్యార్థి నాయకులు సాయిని ప్రసాద్ నేత వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఏఎన్ఎంల సమస్యలను పూర్తిగా వివరించే వాటిని వెంటనే పరిష్కరం చేయాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ సంద ర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెండవ ఏఎన్ఎలు నిరవధిక సమ్మెను తొందరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించబోయే దిశలో చూడాలని వారు కోరారు. దీనిపై వెంటనే వినోద్ కుమార్ స్పందించి ఆ అంశం పట్ల ప్రభుత్వానికి పూర్తి సమాచారం ఉన్నట్లు త్వరలో వారి సమస్యలు పరిష్క రిస్తున్నట్లు తెలిపారు.

# చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు

### పీసీసీ మెంబర్ నూకల రమేష్

మందమర్రి, ప్రభాతవార్త

గాంధీభవన్‌లో చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోసం పీసీసీ మెంబర్ నూకల రమేష్ పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నూర్ నియోజకవర్గం ఇంచార్జీ రఘునాథ్ రెడ్డితో కలిసి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌కి దరఖాస్తు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దలు ఏఐసీసీ మెంబర్ మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, జిల్లా అధ్యక్షురాలు సురేఖ ఆశీస్సులతో పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాయకత్వంలో చెన్నూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే పోటీ చేయాడానికి ముందుకు రావడం జరుగుతుందని, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నుండి గత 25సం॥ల నుండి పనిచేస్తూ చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడం జరుగుతుందని, ఈసారి ఖచ్చితంగా చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ ముజాహిద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మందమర్రి బ్లాక్‌కాంగ్రెస్ ప్రెసిడెంట్ గాందే రామ్‌చందర్, చెన్నూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజమల్ల గౌడ్, మందమర్రి మండల అధ్యక్షులు బానోతు నీలయ్య, కేతనపల్లి పట్టణ అధ్యక్షులు



పల్లె రాజు, జైపూర్ మండల అధ్యక్షులు ఎండి ఫయాజ్, చెన్నూర్ మండల అధ్యక్షులు బాపగౌడ్, చెన్నూర్ పట్టణ అధ్యక్షులు చెన్న సూర్య నారాయణ, కోటపల్లి మండల అధ్యక్షులు మహేష్ తివారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాల అమలులో సమన్వయంతో పనిచేయాలి

### -జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీ

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రజల సంక్షేమమం, జిల్లా అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషతన కార్యాలయ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్‌తో కలిసి హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రగతి నివేదికలను ఆయా శాఖల అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిలనఆలలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పూర్తి స్థాయిలో జరిగేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోపి 311 గ్రామపంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు



చేపట్టడం జరుగుతుందని, త్రాగునీరు, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణంతో పాటు పారిశుద్ధ్యం, తెలంగాణకు హరితహారం కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వర్షాఆకలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య-ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని త్రాగునీరు, ఆహార పదార్థాలు, శుభ్రత అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా, ట్రాన్స్‌ఫార్మర్ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, రాత్రి వేళలో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ దీపాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫారా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు అందించేలా లక్షనయంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనుక్షన్ ద్వారా త్రాగునీరు అందించాలని, పైప్ లైన్ల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వ ర్యంలో ఆదివాసీల సంక్షేమమం, కవ్వాల్ అభయారణ్యం, కవ్వాల్ వన్య ప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అటవీ సిబ్బందితో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. రహదారులు- భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రహదారులు, అంతర్గత రహదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు చేపట్టి నిర్ధేశిత లక్ష్యాలను సాధించే దిశగా అధికారుల సమన్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల సంబంధిత పనుల నిర్ధేశిత లక్ష్యాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషతన ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మిషన్ భగీరథ ఈఈ అంజన్ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, జిల్లా అధికారులు జెడ్‌పిటిసిలు., ఎంపిపిలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించిన బిఆర్ఎస్ ప్రభుత్వం

### -మహిళల్ని వేధిస్తున్న ఎమ్మెల్యేను ఓడించాలి

### -కర్ణాటక రాష్ట్ర సుల్య ఎమ్మెల్యే భగీరథ మారుల్య

బెల్లంపల్లి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని రాష్ట్రాన్ని పాలించే అర్హత కేసిఆర్‌కు లేదని కర్ణాటక రాష్ట్ర సుల్య ఎమ్మెల్యే భగీరథ మారుల్య విమర్శించారు. ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తాండూర్, బెల్లంపల్లి రూరలన, వేమనపల్లి మండలాల కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలకు తెలంగాణలో రక్షణ లేకుండా పోయిందని, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఇతర నాయకులే అత్యాచారలు వేధింపులు చేస్తున్నారని అన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఒక అమ్మాయిని లైంగికంగా వేధించారని, ఆ అమ్మాయికి రక్షణ లేకుండా పోయిందని, ఎమ్మెల్యే పై ఫిర్యాదు చేసినా పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెల్లంపల్లి అసెంబ్లీ ఇంచార్జీ కొయ్యల ఏయాజీ మాట్లాడుతూ వేమనపల్లి మండల



కేంద్రానికి బెల్లంపల్లి నుండి రావాలంటే రోడన సౌకర్యం లేదన్నారు. వర్షాకాలంలో ప్రజలు అనేక బాధలు పడ్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అటవీ అధికారుల నుండి అనుమతి తీసుకోవడంలో పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో దుర్గం చిన్నయ్యను చిత్తుగా మునిమంద రమేష్, మండలాల అధ్యక్షులు మహీధర గౌడన, బౌస మల్లేష్, రాజ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, శేషగిరి చిరంజీవి, జిల్లా కార్యదర్శి గోవర్దన్, అజ్మీరా శ్రీనివాస్, నవీన్, నర్సింగ్, పుల్లయ్య, కృష్ణదేవరాయలు, సంతోష్, కమల, పద్మా, ప్రకాశ్, చైతన్య, రాజలింగు, తదితరుల పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త

# ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్యానికి ప్రాధాన్యం

### -ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్

### -ఎస్సార్పీ 3గని పై వైద్య శిబిరం

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు ఉద్యోగుల సంక్షేమమం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్ అన్నారు. బుధవారం ఎస్సార్పీ గ్రూప్ ఏజెంటన గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ లోకనాథ్ రెడ్డి, ఆర్కే -8 డిస్పెన్సరీ వైద్య సిబ్బంది ఎస్సార్పీ-3 గని పై వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉద్యోగులకు బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సార్పీ గ్రూప్ ఏజెంట్ గోపాల్ సింగ్, మెడికల్ ఆఫీసర్ లోకనాథ్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మధుమేహం, రక్తపోటు రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు వివరించారు. వైద్యులు సూచ నలు పాటించాలని, మద్యపానం, దూమపానాకి దూరంగా ఉండాలని మాంసా హారం తగ్గించి కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాల న్నారు. మన ఆరోగ్యం మన చేతిలో ఉందనే విషయం గ్రహించాల న్నారు. ఈ కార్యక్రమంలో టీబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, గని డివైజీయం ఎస్.సంతోష్ కుమార్, సంక్షేమాధికారి గౌస్ పాషా, రక్షణాధికారి శ్రీధర్, ఫిట్ సెక్రటరీ గోపాల్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి జీయంను మర్యాదపూర్వకంగా కలిసిన సింగరేణి పాఠశాల కరస్పాండెంట్

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జియం కార్యాలయంలో ఏరియా జియం ఏ.మనోహర్‌ని సింగరేణి పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్ ప్రధానోపాధ్యయులు జే.పురుషోత్తం సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# 104 కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లాలో 104లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని ఆ సంఘం కన్వీనర్ మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్‌లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో 104 ఉద్యోగుల సమస్యలు పరిష్క రించాలని కోరుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104లో పనిచేస్తున్న ఉద్యోగులు 2008 సంవత్సరం నుండి డీఎస్సీ ద్వారా రూరల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు రోస్టర్ పాయింట్ పద్దతిలో జీఓ నం.1636, మెమో నం.20639ల ప్రకారం పూర్తిగా ప్రభుత్వాధీనంలోనే (డ్రైవర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నిషియన్‌లు, ఫార్మసిస్టులు, సెక్యూరిటి గార్డులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏఎన్ఎంలు) విధులు నిర్వహిస్తు న్నారు. గత 15 సంవత్సరాలుగా 104 ఉద్యోగులు ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా చాలీ చాలని వేతనాలతో సేవలు అందిస్తున్నారని గత ఏడాది నుండి వాహనాలను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిన ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామిఇచ్చిందని అన్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికి



ప్రభుత్వం రెగ్యూలర్ చేయడం లేదని, జీవో నం.60 ప్రకారం ఉదోయగులకు స్లాబ్ల పద్దతినలో వేతనాలు చెల్లించడం వలన తీవ్రంగా నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని పరిష్కరించాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో రాజేశం, తిరుపతి, రవి, సూర్య,కళ, ప్రశాంత్, రవి, తితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన ఈస్‌గాం పోలీసులు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

ఈస్‌గాం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్ను సెల్‌ఫోన్‌ను రికవరి చేసి సదరు వ్యక్తికి అప్పగించినట్లు ఈస్‌గాం ఎస్ఐ రమన్‌కుమార్ తెలిపారు. ఈ సంద్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన గన్నారం నుండి ఈస్‌గాం వెళ్లే మార్గంలో శ్రావన్‌కుమార్ అనే వ్యక్తి యొక్క మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో ఆ వ్యక్తి సీఈఐఆర్ పోర్టల్‌లో మొబైల్ మిస్సింగ్ పిటిషన్ నమోదు చేశారు. బుధవారం అట్టి మొబైల్‌ను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో డిటెక్ట్ చేసి అతనికి అప్పగించినట్లు తెలిపారు. ఎవరిదైనా మొబైల్ పోయినా లేదా దొంగిలించబడిన త్వరగా స్పందించి సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదుచ ఏస్తే మొబైల్ ట్రాకింగ్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని సీఈఐఆర్ పోస్టల్ నందు నమోదు చేయుటకు




పోయిన మొబైల్‌లో ఉన్న సిమ్ నంబర్‌తో కొత్త సిమ్ తీసుకొని, ఆ మొబైల్ యొక్క ఐఎఈఐ నంబర్‌తో మీసేవాకు వెళ్లి ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని తెలిపారు. అనంతరం మొబైల్ ట్రాక్ చేయుటలో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయీంను అభినందించారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

**ఆసిఫాబాద్ , ప్రభాతవార్త :**



జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కనక యాదవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన సమావేశంలో హాజరై మాట్లాడారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఇందులో భాగంగా 9 శాఖా గ్రంథా లయాలకు, పాఠశాలకు సరిపడ పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉంచేం దుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధ మయ్యే అభ్యర్థుల కొరకు అవసరమైన పుస్తకాలను తెప్పించడం జరిగిందని, త్వరలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా గ్రంథాలయం కార్యాలయాన్ని ప్రారంభించుకొని అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 2023-24 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా నిబంధనలకు మేరుకు నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సభ్యులు, జిల్లా ఇంచార్జి డీఈఓ ఉదయబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై అవగాహన సదస్సు

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం టాస్క్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.డి.లక్ష్మి నర్సింహం మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) విభాగాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు కావలసిన నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల టాస్క్ విభాగంలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కళాశాలలో చదివే విద్యార్థులకు ప్రయోజనం చేకూరనున్నట్లు వివరించారు. అనంతరం టాస్క్ రీజనల్ కోఆర్డినేటర్ జి.సాయికుమార్, టాస్క్‌లో విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ టి.దత్తాత్రేయ, అధ్యాపకులు డి. జనార్ధన్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల పోస్ట్‌కార్డు ఉద్యమంకు శ్రీకారం

**జైనూర్, ప్రభాతవార్త :**

సమగ్ర శిక్షణ ఉద్యోగులు రాష్ట్ర స్థాయి పిలుపు మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు పంపికి తగ్గ వేతనం ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లతో ఉద్యోగులు పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ ప్రభుత్వానికి పోస్టుకార్డు ఉద్యమానికి బుధవారం శ్రీకారం చుట్టారు. సీఎం కేసిఆర్ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావుకు పోస్ట్ కార్డులు రాసి పోస్టు ఆఫీస్ బాక్సులో వేసినట్లు ఉద్యోగులు తెలిపారు. సమగ్ర శిక్ష పథక సంచాలకులు, పాఠశాల విద్యాకమిషన్‌నర్లు ఒకటే విన్నపం సుప్రీం కోర్టు తీర్పు 2018 అనుగుణంగా సమాన పనికి సమావన వేతనం కల్పిస్తూ ఉద్యోగ భత్ర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నజిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ తుకారాం, మండల సంఘం అధ్యక్షులు కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవీందర్, గౌరవ అధ్యక్షులు వందన, సంఘం నాయకులు పాల్గొన్నారు.



## గజ్జి వెంకటేశంను పరామర్శించిన జిల్లా జడ్పీ వైస్ చైర్మన్

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వీరాభిమాని అయిన గజ్జి వెంకటేశంను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. గజ్జి వెంకటేశం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని బుధవారం అతని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. జడ్పీ వైస్ చైర్మన్ వెంట బొమ్మెళ్ల కిషన్, ధర్ని రాములు,బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## చంద్రయాన్-3 విజయవంతం కావాలని భాజపా నాయకుల పూజలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టంలోని పాత హనుమాన్ మందిరంలో బుధవారం ఉదయం చంద్రయాన్-3లో భాగంగా విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ కావాలని కోరుతూ మహారాష్ట్ర ఎమ్మెల్యే బండి భావు భాంగ్డియా, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణానికి విచ్చేసిన మహారాష్ట్ర ఎమ్మెల్యే బంటిభావు భాంగ్డియా మాట్లాడుతూ భగవంతుని కృప వల్ల విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా ల్యాండ్ అవ్వాలని ఆకాంక్షించారు. ఇస్రో శాస్త్రవేత్తలు మరియు భారత ప్రభుత్వ కృషి వలన ప్రపంచ యువనిక పై భారతదేశ జెండా ఎగరవేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, మహారాష్ట్ర ఓబీసి మోర్చా ఉపాధ్యాక్షులు రాజు భావు దేవతలే, అరుణ్‌లోయ, కొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు భూమిపూజ

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** ఆసిఫాబాద్ మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ, మల్లికార్జున్ శ్రీకారం చుట్టారు. బుధవారం మండలంలోని అప్పపెల్లి గ్రామంలో సీసీ రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం మోతుగూడ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాద్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాబురావు, సువర్ణ, వినోద్, నాయకులు బద్రి సత్యనారాయణ, నంబయ్య, మురళికృష్ణ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# పక్కదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-బీఆర్ఎస్ బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్‌కుమార్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిన ఎమ్మెల్యే బాపురావు కొంత మంది నాయకులు అధిష్టానాన్ని పక్కదోవ పట్టించి ఎమ్మెల్యే టికెట్ రాకుండా చేశారని, టికెట్ వచ్చిన రాకున్న ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అడుగుజాడల్లో నడుస్తూ నూతనంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా నియమించిన అనిల్ జాదవ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని బీఆర్ఎస్ బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మోట్టే కిరణ్‌కుమార్ అన్నారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో ముందుకు నడిపారని ఆయనపై నియోజక వర్గ ప్రజల ఆశీర్వాదాలు ఎప్పుడు ఉంటాయని, రాష్ట్రంలో ఎన్ని సర్వేలు చేసిన ముందంజలో ఉన్నప్పటికీ ఇంటెలిజెన్స్ రిపోర్ట్ పాజిటివ్‌గా ఉన్నప్పటికీ కొంత మంది అధిష్టానాన్ని పక్కదోవ పట్టించడంతోనే ఎమ్మెల్యే టికెట్ ఈసారి నూతన అభ్యర్థిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బోథ్ నియోజక వర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అనిల్ జాదవ్‌ను ప్రకటించారు. వారికి మా తరపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. పక్కదోవ పట్టించిన వారిపై అధిష్టానికి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేస్తామని వాపోయారు. ఈసమావేశంలో అధికార ప్రతినిధి కిరణ్‌కుమార్, తొమ్మిది మండలాల కన్వీనర్లు తోట వెంకటేష్, కృష్ణారెడ్డి, శివారెడ్డి, అరుణ్, నారాయణరెడ్డి, రాజారాం, బ్రహ్మానందం, నాగయ్య, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**– మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు కాంబ్లే అతిష్‌కుమార్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
మండలంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని ఓ మహం^బాహుదు 1999వ సంవత్సరంలో తన సొంత భూమిని దానం చేసిన స్థలంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అతిష్‌కుమార్ కోరారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రమేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులు చదువుకొని గొప్ప స్థాయిలో నిలబడదానికి తన సొంత భూమిని దానం చేసిన గిత్తే శంకర్ రావ్ ఆశయాన్ని నిజం చేయాలన్నారు.సర్వే నెంబర్ 188 భూమిని గుర్తించి అక్కడ పెద్ద గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆరిఫ్, వినోద్, నిలేష్, సంతోష్, బాబా, వినయ్, విశాల్, గజానంద్ పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌కు సన్మానం



**బేల, ప్రభాతవార్త:**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా బేలకు బదిలీపై వచ్చిన తహసీల్దార్ వేణుగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఫైజుల్లాఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజయ్ గుండావర్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, మాజీ మార్కెట్ చైర్మన్ వామన్‌రావు వాన్ఖడే ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షులు ఎండి అఖిల్ పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలోని మండిపడ్డ ప్రజాప్రతినిధులు

**నేరడిగొండ, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో బుధవారం ఎంపీపీ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలోని అధికారులపై ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఈసందర్భంగా ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ ఇటు ప్రజాప్రతినిధులు గానీ అధికారులు గానీ ఉన్నది ప్రజలు కోసమే అని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత మన అందరికీ ఉందన్నారు. అంతేకాకుండా అధికారులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న మాకు తెలియజేయాలన్నారు. ఇటువంటి సమావేశంలో తెలుపకపోతే ప్రజాప్రతినిధులకు గానీపై అధికారులగానీ ఎలా తెలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌ఓ సంతోష్‌రెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, ప్రజాప్రతి నిధులు, అధికారులు పాల్గొన్నారు.



## బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు అందజేసిన ఆడే గజేందర్



**నేరడిగొండ,ప్రభాతవార్త:**
గాంధీభవన్‌లో బోథ్ నియోజక వర్గ ఆశావాహ అభ్యర్థిగా ఆడే గజేందర్ డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, జిల్లా పెద్దలు ముఖ్య నాయకుల అండదండలతో, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో బోథ్ నియోజక వర్గ ప్రజల, కార్యకర్తల కదనోత్సహంతో కార్మిక,కర్షక విద్యార్థి మేధావుల సహకారంతో బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు తన అభ్యర్థిత్వా పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ 40 సంవత్సరాల చరిత్రను తిరగ రాస్తానని, బోథ్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరేస్తామని తనకు అవకాశం ఇస్తే ప్రజలను పార్టీని ముందుకు తీసుకెళ్తామన్నారు.

## పెండింగ్ డీఏలు తక్షణమే చెల్లించాలి



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి అశోక్ డిమాండ్ చేశారు. సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా బుధవారం బజార్‌హత్నూర్ మండలంలోని పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే చెల్లించాలన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ బజార్‌హత్నూర్ మండల అధ్యక్షులు ఎం. రాజేందర్, ప్రధాన కార్యదర్శి కాంబ్లె విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యం శిక్షణ పొందిన వారికి కిట్లను అందజేసిన మున్సిపల్ చైర్మన్



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
వృత్తి నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. పట్టణంలోని శాంతినగర్‌లో న్యాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. న్యాక్ ద్వారా మెస్త్రీ, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అంశాల్లో శిక్షణ పొందిన వారికి కిట్లను పంపిణీ చేశారు. ఆసక్తి కలిగిన వారు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అతిథులు సూచించారు. ఈమేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడారు. వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, బీఆర్ఎస్ నాయకులు ఇబ్బు జంగిలి ప్రశాంత్, న్యాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
కేసీఆర్ హటావో.. తెలంగాణ బచావో అని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. తొమ్మిది ఏండ్లలో కేసీఆర్ నయవంచన, అమలుగాని హామీలు, ఆర్భాటపు ప్రకటనలపై ఆదిలాబాద్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు పాయల్ శంకర్ మాట్లాడారు. తొమ్మిది ఏండ్లలో కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. పాత పథకాలకు సున్నాలు వేయడం తప్ప కేసీఆర్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి మాయమైందన్నారు. పేదలందరికి ఇండ్లను కట్టిస్తామని ఓట్లు వేసుకొని పేదలను నిలువునా ముంచింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. ఈకార్యక్ర ^మంలో లోక ప్రవీణ్‌రెడ్డి, జోగురవి, రత్నాకర్‌రెడ్డి, చిలుకూరు జ్యోతిరెడ్డి,ధోనిజ్యోతి, దయాకర్, మహేందర్, ఆకుల ప్రవీణ్, రాజేశ్, రాకేష్ పాల్గొన్నారు.

## నూతన ఎస్పైను సన్మానించిన బీఆర్ఎస్వీ నాయకులు



**ఉట్నూర్, ప్రభాతవార్త:**
ఉట్నూర్ నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎస్పై మనోహార్‌ని పోలీసు కార్యాలయంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పై మనోహర్ మాట్లాడుతూ శాంతి భద్రతల దృష్ట్యా ఉట్నూర్ మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ శాఖ నుంచి మంచి సేవలు అందిస్తామని తెలిపారు. మీ తరుపున కూడా పోలీసు శాఖకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, సుమన్; జుబేర్‌ఖాన్, అక్బర్, సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబాసాహెబ్‌ను బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలో చేర్చుకున్నారు. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు ఆకర్షితులై రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే బాబా సాహెబ్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉత్తం, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనక తులసీరాం, జిల్లా నాయకుడు జితేందర్, సేవాదల్ మండల అధ్యక్షుడు మానిక్‌రావ్, సోషల్ మీడియా ఇన్‌చార్జి కళ్యాణ్, నాయకులు ఆచపత్ పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ ఏరియాను అగ్రగామిగా నిలపాలి

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**



**నస్పూర్, ప్రభాతవార్త**

సంగరేణిలో నిర్వహించే అన్ని పోటీల్లో శ్రీరాంపూర్ ఏరియాను అగ్రగామిగా నిలపాలని శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ సివిల్ ఆఫీస్ వద్ద స్వచ్ఛత పక్వాడ అభినందన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత పై ప్రత్యేక శ్రద్ధ వహించి ముందుకెళ్లాలని, సింగరేణి వ్యాప్తంగా స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో 2023 సంవత్సరంలో శ్రీరాంపూర్ ఏరియాకు మొదటి బహుమతి రావడం అభినంనీయమని తెలిపారు. బహుమతి రావడంలో సివిల్ విభాగం కృషి ఉందన్నారు. 2022,2023లో మొదటి బహుమతులు రావాడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీయంలు(సివిల్) శివరావు, ఆనంద్ కుమార్, ఎస్ఈ(సివిల్) రాము,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ, గుండె రావు,సివిల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి మహాపోచమ్మ వ్యాపారుల వేలంపూర్తి



**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండలంలోని అడెల్లి మహాపోచమ్మ దేవాలయం వద్ద వ్యాపారులకు బుధవారం వేలంపాటను నిర్వహించారు. కొబ్బరికాయలు విక్రయించడానికి 17 లక్షల 55 వేల వేలు, ప్యాలాలు, పుట్నాలకు రూ.1 లక్ష 55 వేలు, క్యాసెట్లు, బొమ్మలు రూ.3 లక్షల 20 వేలు, ఇతరములు 4 లక్షల 56 వేలు, ట్యాక్స్ రూ.9 లక్షల 2 వేలు, పూలదండలకు రూ.4 లక్షల 16 వేలు, కొబ్బరి ముక్కలు పోగు చేయుటకు రూ.35 వేలు, ఈ వేలంపాటలో వచ్చినట్లు ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు అయిటి చందు, ఆలయ ఇంచార్జి ఈవో రంగు రవికిషన్‌గౌడ్‌లు తెలిపారు. కొబ్బరికాయలు విక్రయించుట, ఇడుపుల పిల్ల టెంట్ హౌజ్ అద్దెకిచ్చుట సముదాయాలు వాయిదాచేసినట్లు ఆలయ ఈవో రవికిషన్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహిపాల్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ మాధవరావు, వైస్ ఎంపిపి రాధ భూమేష్, స్థానిక సర్పంచ్ సుచరిత రాజేశ్వర్, డైరెక్టర్ పురుషోత్తం, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మినారాయణగౌడ్, వ్యాపారస్తులు ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి పరిశీలించారు. కలెక్టర్‌తో పాటు వివిధ పార్టీల రాజకీయ నాయకులు స్ట్రాంగ్‌రూమ్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయడం జరిగిందని, అధికారులకు పలు సూచనలు, సహాలు ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు, పార్టీల నాయకులు ఉన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి




**ఖానాపూర్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ఉద్యోగ సంఘాల నాయకులు బుధవారం రోజున విశ్రాంతి భవనంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన రెండు డీఎలు వెంటనే ప్రకటించాలని అన్నారు. ఉద్యోగ పిఆర్‌సి బకాయిలు, మెడికల్ జిపిఎఫ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం రెండవ పిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేసి 20 శాతం ఐఆర్ ప్రకటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టి యు ఉపాధ్యాయులు భుక్యా గోవింద్‌నాయక్, సిలివేరి లక్ష్మి నర్సయ్య, నగేష్‌బాబు, ప్రేమ్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై రాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యువకులు




**కడెం, ప్రభాతవార్త :**

కడెం ఎస్సై కొసాన రాజు జన్మదినం సందర్భంగా మండలంలోని పలువురు ఎస్సైకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సై రాజు మండలంలో అనేక సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. కడెం ప్రాజెక్టు వద్ద వరదల వల్ల అతిపెద్ద సమస్య ఏర్పడినప్పుడు సమస్యను లెక్కచేయకుండా తనవంతుగా ప్రజల క్షేమం కోసం పనిచేశాడని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజుకి కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసు రాజేంధర్, సుతారి రాకేష్, కమ్మల స్వామి, గాడ్పుమనోజ్, బొంగఉ చిన్న వెంకన్న, బుర్ర రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## బీడీ టేకేదారులకు నూతన పెన్షన్ పంపిణీ

**– వికలాంగులకు ఆసరా పెన్షన్ పెంపు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్**



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

నూతన సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు 4016 రూపాయల పెన్షన్ మంజూరు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివ్యాంగుల కోసం 3016 రూపాయల పెన్షన్ ఇప్పించిందని ఇప్పుడు ఆ పెన్షన్‌ని వెయ్యి రూపాయలు పెంచుతూ 4016 రూపాయలు చేసిందని అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో 4585 మంది దివ్యాంగులను గుర్తించామని వారికి ఒక కోటి 84 లక్షల 11360 రూపాయలు పెంచిన పెన్షన్ ద్వారా చెల్లించబడుతుందని అన్నారు. అంతేకాకుండా బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న టేకేదారులకు కూడా పెన్షన్ మంజూరు చేయబడుతుందని అన్నారు. వికలాంగులకు 4016 రూపాయల పింఛన్ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా మధ్యవర్తులతో సంబంధం లేకుండా నేరుగా ఖాతాలలో రైతుబంధు తరహాలోనే జమ అవుతుందని, ఎవరూ కూడా మధ్యవర్తులను నమ్మొద్దని అన్నారు.

## ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిచేస్తా

**– బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్**

**– జాన్సన్‌కు ఘన స్వాగతం పలికిన నాయకులు**



**ఖానాపూర్, ప్రభాతవార్త :**

ఖానాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ పొందిన తర్వాత మొదటిసారిగా బుధవారం రోజున ఖానాపూర్‌కు వచ్చిన జాన్సన్ నాయక్‌కఉ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బాదన్‌కుర్తి శివాలయంలో పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ఖానాపూర్ తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు భారీ ర్యాలీగా వచ్చి జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. తనపై నమ్మకంతో టికెట్ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు మంత్రి కేటీఆర్‌కు జాన్సన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికీ అందుబాటులో ఉండి పనిచేస్తానని సమస్యలు పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈరోజున యావత్తు భారతదేశం తెలంగాణవైపు చూస్తుందని , ప్రజల శ్రేయస్సుకోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అన్నారు. మూడవసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరయ్యారు. ఇందులో నాయకులు శ్రావణ్, సంతోష్, రాజగంగన్న, అంకం రాజేంధర్, నియోజకర్గ ఆయా మండలాల బీఆర్ఎస్ ముఖ్య నాయకఉలు, భుక్యా జాన్సన్ నాయక్, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## జోనల్‌స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**ముధోల్, ప్రభాతవార్త :**

బాసర మండల కేంద్రంలోని శ్రీ నాగభూషణ విద్యాలయం పాఠశాల విద్యార్థులు జోనల్‌స్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. కడెం మండలంలోని అంబారిపేట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో అండర్ 14-17 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన చరణ్, అవినాష్, సందేశ్, రవీంధర్, సాయి, మనీష్ జోనల్‌స్థాయి విభాగంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ జారికోటి బాబురావు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా యోగా శిక్షకుడు మల్లేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, సందీప్, శరత్, పిఈటిలు, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ వీడి బీజేపీలో చేరిన మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ బాలకిష్టు రాజేంధర్

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండలం జామ్ గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకిష్టు రాజేంధర్ బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిపె విలాస్, నాయకులు రాంశంకర్‌రెడ్డి, సాహెబ్‌రావు, ఎంపీ ఎంపిపి చెన్నా రాజేశ్వర్, వార్డు మెంబర్ తిరుమలచారి, మాజీ మండల అధ్యక్షులు ఆడెపు మహేంధర్, నాయకులు అయిండ్ల మధు, రాంలింగారెడ్డి, అల్లాడి నర్సయ్య, తుల మహేంధర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బలోపేతానికి చూసి ఓర్వలేకే విష ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉంటా**
**- నాగోబా సాక్షిగా అమ్ముడు పోయే వ్యక్తిని కాను**
**- కాంగ్రెస్ పార్టీ తనకే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి న్యాయం చేస్తుంది**
**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

తనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విష ప్రచారాన్ని మానుకోవాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో గల ఆదివాసుల ఆరాధ్య దైవం



నాగోబాను దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖానాపూర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చూసి ఓర్వలేక తనపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కలిసి కుట్ర పూరితంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే భర్త అజ్మీర శ్యాం నాయక్ పార్టీలో చేరిన వార్త అందరికీ తెలిసిందేనని ఎమ్మెల్యే రేఖా నాయక్ త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వివిధ మీడియా చానళ్లలో వార్తలు రావడంతో ఆమెకు డబ్బులకు వెడ్మ బొజ్జు అమ్ముడు పోయాడని దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయంగా తనను దెబ్బ తీసేందుకు కొందరు ఉద్దేశ పూర్వకంగా ప్రచారాన్ని చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకటరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముకాడే ఉత్తం, ఉట్నూర్ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యుం, పట్టణ అధ్యక్షుడు జహీర్, స్థానిక సర్పంచ్ మెస్రం రేణుకనాగనాథ్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కనక తులసిరాం, మాజీ మార్కెట్ చైర్మన్ సోమాసే వెంకట్‌రావు, జిల్లా నాయకుడు సోన్ కాంబ్లే జితేందర్ పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

**-మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు**
**-వాహన తనిఖీల్లో పోలీసులకు సహకరించాలి**
**-మంచిర్యాల ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌సపెక్టర్ కె.నరేష్ కుమార్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని మంచిర్యాల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.నరేష్ కుమార్ తెలిపారు. బుధవారం సిబ్బందితో కలిసి మంచిర్యాల పట్టణంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ తమ భద్రత దృష్ట్యా ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు. పోలీసుల సూచనలు పాటిస్తూ గమ్యస్థానాలకు క్షేమంగా చేరాలని, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ వాడొద్దని సూచించారు. వాహనాల నెంబర్ ప్లేట్ ట్యాంరింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పిల్లల పై పెద్దలు నిరంతరం నిఘా ఉంచాలని, నిర్ణీత వయస్సు వచ్చేంత వరకు వారికి డ్రైవింగ్ నేర్పించకుడదన్నారు. నిబంధనల ప్రకారం 18 ఏళ్ళు దాటిన వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా వాహనం నడిపేందుకు వీలు లేదన్నారు. మైనర్లు వాహనన నడపడం చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మైనర్‌తో పాటు వాహన యజమానికి కూడా తొలుత కౌన్సిలింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుందన్నారు. వాహనదారులు వాహన ధృవ పత్రాల న్నింటిని తమ వెంట ఉంచుకో వాలని పెండింగ్ చలానాలు ఉంటే ఎప్పటి కప్పుడు చెల్లించాలన్నారు. వాహన తనిఖీల సమయంలో వాహన దారులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు తరుచు వాహన తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుబడి వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల పట్టణంలో పలుచోట్ల ఐటీఎంఎస్ టెక్నాలజీ పనిచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించిన, ట్రిపుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేవారికి ఆటోమెటిక్‌గా జరిమానాలు పడుతుయన్నారు. ఈ వాహన తనిఖీలో ఏఎస్సై నందయ్య, ట్రాఫిక్ సిబ్బంది కుమ్ర రమేష్, కారుకూరి భూమన్న, కొంతం శ్రీనివాస్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో దివ్యాంగులకు రూ. 4016 పెన్షన్**
**.. జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆరె సంఘం భవనంలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆసరా పెన్షన్ చెక్కులను బుధవారం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్‌తో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రోజు 200 రూపాయలు ఉన్న పెన్షన్‌ను 4016 రూపాయలు దివ్యాంగులకు ముఖ్యమంత్రి కేసిఆర్ చేయడం దివ్యాంగులకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసిఆర్ దివ్యాంగులు కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చులకు అనుగుణంగా పెన్షన్‌ను పెంచారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. దివ్యాంగులకు 3016 ఉన్న పెన్షన్‌ను 4016కు పెంచడంతో దివ్యాంగులు సంబరాలు జరుపుకున్ని ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు, దివ్యాంగులు, ప్రజలు, పాల్గొన్నారు.



## నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులను రెద్యులరైజేషన్ చేయాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు తెలిపారు. బుధవారం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపరిండెంట్ విశ్వేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అందించి మాట్లాడుతూ నేషనల్ హెల్త్ స్కీంలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డ్స్,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎవరైనా మరణిస్తే వారికి పది లక్షలు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నేషనల్ హెల్త్ స్కీమ్‌లో పనిచేస్తున్న వారి సమస్యలు, జీతభత్యాలు, రెగ్యులరైజేషన్ తదితర అంశాలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవనబోయిన బాపు, ఏఎన్ఎంలు రాజేశ్వరి,కళావతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి, రవాణా పైన సమీక్ష సమావేశం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జీయం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జీయం ఎ.మనోహర్ జనరల్ మేనేజర్ కార్పొరేట్ ఐ అండ్ పి.ఎం అండ్ అన్యువల్ ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడు రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మందమర్రి ఏరియాలో 2023-24 ఆర్థిక సంవత్సరానకి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదక లక్ష్యాల సాధనకు తగిన చర్యలు తీసుకోవాలని ఏరియా జీయం ఎ.మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా జియంలు ఏరియా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి రవాణా లక్ష్యాలు సాధించడానికి గనుల వారీగా కావాల్సిన యంత్రాలు, యంత్రాల విడి బాగాలు తదితర అంశాలపై చర్చించారు. అదేవిధంగా అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో హాల్ రోడ్డు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జియం రాజేశ్వర్ రెడ్డి, కేకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, శాంతిఖని ప్రాజెక్ట్ ఆఫీసర్ విజయ్ కుమార్, సివిల్ డీజీయం శ్రీనివాసులు, ఏజియం ఈ అండ్ ఎం.నాగరాజు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్సీ కేవవ్ ప్రసాద్**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్ బూత్ స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ బూత్‌స్థాయి అధ్యక్షులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్సీ కేశవ్ ప్రసాద్, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే సంజీవ రావు, పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**.. జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**

కుమ్రం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :



ఈనెల 29,30, తేదీలలో జిల్లాలో నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ పరమహంజ సద్గురు పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల జిల్లా కలెక్టర్ చాంబర్‌లో సిద్ధ మహాయోగ పీఠ ధర్మ సేవాసమితి సభ్యులతో కలిసి పూలాజీ బాబా జయంతి ఉత్సవాల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలాజీ బాబా జయంతి ఉత్సవాలను అందరూ కలిసి సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.